# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# జోగులాంబ గద్వాల

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023 | JOGULAMBA GADWAL | పేజీలు PAGES : 12


## సారథులొచ్చారు..

- బీఆర్ఎస్ ఎన్నికల క్యాంపెయిన్‌కు ఇన్‌చార్జిల నియామకం
- అలంపూర్‌కు ఎమ్మెల్సీ చల్లా, గద్వాలకు రాకేశ్

04 & 05





స్వయంభూవుగా వెలసిన శ్రీ హయగ్రీవస్వామి

# ఆమెదే పైచేయి..

## ఉమ్మడి జిల్లాలో 15,28,661 మంది మహిళా ఓటర్లు

- ఉమ్మడి జిల్లాలో చెక్‌పోస్టుల ఏర్పాటు
- సరిహద్దులో నిఘా ముమ్మరం
- ఎన్నికల ఏర్పాట్లలో అధికారుల బిజీ

సెంటర్ స్ప్రెడ్‌లో..

- మొత్తం 30,53,863 మంది..
- పెరిగిన ఓటర్లు.. వనపర్తిలో అత్యధికం
- ఐదేండ్లలో పెరిగిన సంఖ్య 93 వేలు
- గతానికిమించి పోలింగ్ బూత్‌ల ఏర్పాటు
- ఫలితమిచ్చిన ఓటరు నమోదు
- ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు

ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను వెల్లడించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30,53,863 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 15,28,661 మంది, పురుషులు 15,25,132 మందితోపాటు ట్రాన్స్‌జెండర్లు 69 మంది ఉన్నారు. 18 ఏండ్లు నిండిన వారంతా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడంతో ఐదేండ్లతో పోలిస్తే వారి సంఖ్య 93 వేల వరకు పెరిగింది. వనపర్తి నియోజకవర్గంలో అత్యధికంగా 2,65,622 మంది ఉండగా.. జడ్చర్లలో అత్యల్పంగా 2,12,395 మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు నమోదు కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడంతో ఫలితమిచ్చాయి. అలాగే గతానికిమించి పోలింగ్ బూతులు ఏర్పాటయ్యాయి. ఇబ్బందులు తలెత్తకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈవీఎంలపై అవగాహన కల్పించారు. పోలింగ్‌కు సరిగ్గా 48 రోజుల సమయం ఉండడంతో ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల నియమావళిని కలెక్టర్లు వివరించారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, తనిఖీ బృందాలు చెకింగ్ ప్రారంభించాయి. నగదు, మద్యం తరలించకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాయి.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

### నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| నారాయణపేట | 1,12,697 | 1,14,668 | 2 | 2,27,367 |
| మహబూబ్‌నగర్ | 1,21,397 | 1,21,960 | 10 | 2,43,367 |
| జడ్చర్ల | 1,06,922 | 1,05,469 | 4 | 2,12,395 |
| దేవరకద్ర | 1,13,528 | 1,14,556 | 0 | 2,28,084 |
| మక్తల్ | 1,17,576 | 1,21,009 | 1 | 2,38,586 |
| వనపర్తి | 1,32,971 | 1,32,644 | 7 | 2,65,622 |
| గద్వాల | 1,24,763 | 1,29,096 | 10 | 2,53,869 |
| అలంపూర్ | 1,16,989 | 1,19,080 | 7 | 2,36,076 |
| నాగర్‌కర్నూల్ | 1,12,657 | 1,11,971 | 3 | 2,24,631 |
| అచ్చంపేట | 1,17,393 | 1,13, 250 | 2 | 2,33,565 |
| కల్వకుర్తి | 1,17,393 | 1,13,250 | 7 | 2,30,650 |
| కొల్లాపూర్ | 1,16,975 | 1,12,420 | 4 | 2,29,399 |
| కొడంగల్ | 1,14,140 | 1,16,099 | 12 | 2,30,251 |
| **మొత్తం** | **15, 25,132** | **15,28, 661** | **69** | **30,53,863** |





## విద్యకు ఆదిదేవుడు.. హయగ్రీవస్వామి

- స్వయంభూవుగా వెలసిన స్వామివారు
- 400ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయం
- లక్ష్మీసమేత విష్ణుమూర్తి అవతారం
- కోరిన కోరికలు తీర్చే దైవంగా భక్తుల నమ్మకం

5

చదువుల తల్లి సరస్వతికే చదువు చెప్పిన మహాగురువు.. సాక్షాత్తు మహావిష్ణువు అవతారంగా.. జ్ఞానానికి, వివేకానికి, వాక్కుకు, బుద్ధికి, సర్వ విద్యలకు ఆదిదేవుడి పేరొందారు హయగ్రీవస్వామి. తెలంగాణలో నే స్వయంభూవుగా వెలిసిన దేవుడిగా జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో భక్తుల నుంచి నిత్యపూజలు అందుకుంటున్నారు. ఆలయాన్ని 400 సంవత్సరాల కిందట సంస్థానాధీశుల పాలనలో నిర్మించినట్లుగా చరిత్ర చెబుతున్నది. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమిని పురస్కరించుకొని స్వా మి ఉద్భవించిన రోజుగా భావించి ఉత్సవాలు నిర్వహిస్తారు. గత పాలకులు ఆలయాన్ని పట్టించుకోకపోవడంతో నిరాదరణకు గురైంది. కాగా, సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి ఎంతో పాటుపడుతున్నారు.

- గద్వాల టౌన్, అక్టోబర్ 12



ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కొండాపురం గ్రామస్తులు

## కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాజకీయ పబ్బం గడుపుకొనేందుకే ప్రతిపక్షాల ఆరాటం
- వారిని నమ్మితే నట్టేట ముంచుతారు
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

5

## ఎన్నికల విధులను.. నిర్లక్ష్యం చేయొద్దు

- అక్రమ మద్యం, డబ్బు రవాణాపై ప్రత్యేక నిఘా
- ప్రచార వాహనాలకు అనుమతి తప్పనిసరి
- కలెక్టర్ వల్లూరు క్రాంతి

8



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

## పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రం

- సీ-విజిల్ యాప్‌ను రూపొందించిన ఈసీ
- యాప్ ఆధునీకరణతోపాటు ఫ్రేయింగ్ స్క్వాడ్‌కు అనుసంధానం
- నిమిషాల వ్యవధిలో ఫిర్యాదుదారుడికి సమాచారం

సెంటర్ స్ప్రెడ్‌లో..